గ్రామీణ వ్యవసాయ వాతావరణ సేవా పథకము
భారత వాతావరణ సంస్థ
ఆచార్య ఎన్.జి. రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం
లాం, గుంటూరు, ఆంధ్రప్రదేశ్

# వ్యవసాయ వాతావరణ బులెటిన్

**వాతావరణ సూచన : 25-01-2022**

**చిత్తూర్(ఆంధ్రప్రదేశ్) యొక్క వాతావరణ సూచన - జారీ చేయబడింది :2022-01-25 ( తదుపరి 5 రోజులలో 8:30 IST వరకు చెల్లుతుంది)**

| వాతావరణ కారకం | 2022-01-26 | 2022-01-27 | 2022-01-28 | 2022-01-29 | 2022-01-30 |
|---|---|---|---|---|---|
| వర్షపాతం (మి.మీ.) | 4.0 | 2.0 | 2.0 | 0.0 | 0.0 |
| గరిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 31.0 | 31.4 | 31.8 | 32.0 | 31.7 |
| కనిష్ఠ ఉష్ణోగ్రత (°C) | 20.2 | 20.6 | 20.8 | 20.2 | 20.4 |
| గాలిలో తేమ శాతం-ఉ (%) | 91 | 84 | 86 | 90 | 89 |
| గాలిలో తేమ శాతం-సా (%) | 40 | 49 | 39 | 45 | 51 |
| గాలి వేగం (కి.మీ./గంటకు) | 6.0 | 6.0 | 6.0 | 6.0 | 6.0 |
| గాలి దిశ (డిగ్రీ) | 120 | 90 | 70 | 90 | 30 |
| మబ్బు ఆవరణ (ఆక్టా) | 6 | 5 | 4 | 3 | 2 |

## వాతావరణ సూచనలు:

రాగల అయిదు రోజులలో ఆకాశం పాక్షికంగా మేఘావృతమై వుండి అక్కడక్కడ తేలికపాటి జల్లులు కురిసే అవకాశం వుంది. గరిష్ఠ ఉష్ణోగ్రత 31-32 డిగ్రీ సెం.గాను కనిష్ఠ ఉష్ణోగ్రత 20-21 డిగ్రీ సెం.గాను నమోదయ్యే అవకాశం ఉన్నది.

## సాధారణ సలహా:

ప్రస్తుత వాతావరణం వరిలో అగ్గి తెగులు ఆశించడానికి అనుకూలం. నివారణగా ట్రైసైక్లాజోల్ @ 0.6 గ్రా./లీ. నీటికి కలిపి పిచికారి చేసుకోవాలి.

## ఎస్.ఎం.ఎస్. సలహా:

వేరుశనగలో పొగాకు లద్దె పురుగు నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. (లేక) నొవల్యురాన్ 1 గ్రా./ లీ. నీటికి చొప్పున పిచికారి చేయాలి.

## పంట ప్రత్యేక సలహా:

| పంట | పంట ప్రత్యేక సలహా |
|---|---|
| వేరుశనగ | • ప్రస్తుతం పూత దశలో ఉన్న వేరుశనగ పంటలో అంతరకృషి చేపట్టి ఎకరాకు 200 కిలోల చొ.న. జిప్సం యొక్క వరుసల మధ్య చాళ్లలో వేసుకోవాలి. • ప్రస్తుతం వేరుశనగలో పొగాకు లద్దె పురుగు అక్కడక్కడ తొలిదశ లార్వాలు ఆశించి నష్టపరిచే అవకాశం వుంది. నివారణగా క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. • ఎదిగిన లార్వాల నివారణకు లార్విన్ 1 గ్రా/ లీ. నీటికి కలిపి ఎకరానికి పిచికారి చేయాలి. |
| వరి | • ప్రస్తుతం కనిష్ట ఉష్ణోగ్రతలు తగ్గుతున్నందున వరిలో అగ్గి తెగులు ఆశించే అవకాశం వుంది. నివారణగా బీమ్ 0.6 మి.లీ. / లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |

## ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా:

| ఉద్యానవన విభాగం | ఉద్యానవన విభాగం ప్రత్యేక సలహా |
|---|---|
| మిరప | ప్రస్తుతం మిరపలో తమర పురుగులు ఆశించి నష్టపరిచే అవకాశం ఉన్నది. నివారణగా ఫిప్రోనిల్ 0.2 గ్రా. (లేక) సయాంట్రానిలిప్రోల్ 1.2 మి.లీ./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |
| మావిడి | • మొగ్గ దశలో వున్న మామిడి పంటలో క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. మరియు నీటిలో కరుగు గంధకం పొడి 2 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. ఇంకా పూత మొదలవని పక్షంలో పొటాషియం నైట్రేట్ 10 గ్రా./లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. • పచ్చి పూత దశలో వున్న మామిడి పంటలో ఇమిడాక్లోప్రిడ్ 0.3 మి.లీ./ లీటరు (లేక) డైమీథోయేట్ 2 మి.లీ. /లీ. నీటికి చొ.న పిచికారి చేసుకోవాలి. |
| ఫీల్డ్ బీన్ | ప్రస్తుత వాతావరణం చిక్కుడు జాతి పంటలలో పేను బంక ఆశించడానికి అనుకూలం. నివారణగా డైమీథోయేట్ 2 మి.లీ. (లేక) అసిఫేట్ 1.5 గ్రా./ లీ. నీటికి చొ.న. పిచికారి చేసుకోవాలి. |